## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, జూన్ 6: మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామంలో శనివారం ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈఈ దయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## భూ సమస్యలపై దరఖాస్తు చేసుకోవాలి



రాయికల్: దావన్‌పల్లిలో దరఖాస్తును పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

మల్లాపూర్/రాయికల్, జూన్ 6: గ్రామాల్లో భూ సమస్యలు ఉన్న రైతులు రెవెన్యూ గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. మల్లాపూర్ మండలం సాతారం, రాయికల్ మండలం వీరపూర్, దావన్‌పల్లి గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ గ్రామసభలను ఆయన తనిఖీ చేశారు. ఆయా చోట్ల కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ, గ్రామసభల్లో వచ్చిన భూసమస్యలపై అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి పరిష్కరించాలని సూచించారు. గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీవోలు శ్రీనివాస్, మధుసూదన్, తహసీల్దార్లు రమేశ్‌గౌడ్, నాగార్జున, నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ రాజేశ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే చర్యలు



మాట్లాడుతున్న జిల్లా రవాణా శాఖ అధికారి భద్రునాయక్

జగిత్యాల, జూన్ 6: సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణా శాఖాధికారి భద్రునాయక్ పేర్కొన్నారు. పట్టణంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మరో వారం రోజుల్లో పాఠశాలలు ప్రారంభం కానున్న దృష్ట్యా ప్రైవేట్ స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌పై స్పెషల్ డ్రైవ్ చేపట్టామన్నారు. పాఠశాలలు ప్రారంభం కాక ముందే గడువులోగా ప్రైవేట్ పాఠశాలల బస్సుల ఫిట్ నెస్ చేయించుకోవాలని యాజమాన్యాలకు సూచించారు. ఇంకా 170 బస్సులు ఫిట్ నెస్ పరీక్షలు చేయించుకోవాల్సి ఉందన్నారు. ఫిట్‌నెస్ లేకుండా బస్సులను రోడ్లపై తిప్పితే సీజ్ చేస్తామని హెచ్చరించారు. 15 ఏళ్లు దాటినా బస్సులకు ఫిట్‌నెస్ నిరాకరిస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ బస్సుల్లో అటెండర్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. డ్రైవర్లు ప్రతి ఆరు నెలలకోసారి కంటి పరీక్షలు చేయించుకోవాలని, వాహనం నడిపేటప్పుడు డ్రైవర్లు సెల్ ఫోన్ మాట్లాడవద్దని, ఫైర్ సేఫ్టీ, మెడికల్ కిట్ ప్రతి బస్సులో ఉండాలన్నారు. డ్రైవర్ల వయసు 60 ఏళ్ల లోపు ఉండి, హెవీ వాహన లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. పిల్లలు బస్సు ఎక్కేప్పుడు ఫుట్ బోర్డుకు హ్యాండ్ రేయిలింగ్ ఉండాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు, సూచనలు చేస్తామని తెలిపారు. ఆయన వెంట డీటీవో కార్యాలయ సిబ్బంది, తదితరులున్నారు.



రాయికల్: బడి బాట ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు ,మాజీ ప్రజాప్రతినిధులు, విద్యార్థులు



ఇబ్రహీంపట్నం: కోమటికొండాపూర్‌లో..

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి

- జిల్లా వ్యాప్తంగా బడిబాట కార్యక్రమం
- అవగాహన ర్యాలీలు చేపట్టిన ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు

సారంగాపూర్/మల్లాపూర్/ పెగడపల్లి / రాయికల్/ మేడిపల్లి/కోరుట్ల రూరల్/ ఇబ్రహీంపట్నం/కథలాపూర్, జూన్ 6: పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కోరారు. జిల్లా వ్యాప్తంగా శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కాగా, సారంగాపూర్, బీర్‌పూర్, నర్సింహులపల్లి, రేచపల్లి, పెంబట్ల, కోనాపూర్, అర్పల్లి, తదితర గ్రామాల్లో శుక్రవారం మాజీ ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు బడిబాట ర్యాలీలు చేపట్టారు. ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, విద్యాబోధన తీరును తల్లిదండ్రులకు వివరించి పిల్లలను చేర్పించాలని కోరారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పిస్తామని గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో బీర్‌పూర్ తహసీల్దార్ సుజాత, సారంగాపూర్, బీర్‌పూర్ ఎంఈవోలు కిశోర్, నాగభూషణం, ఆర్ఐ రాహుల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మల్లాపూర్‌లో జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులతో కలిసి బడిబాట ర్యాలీ తీశారు. బడిబాటకు సంబంధించిన కరపత్రాలను ప్రధానోపాధ్యాయుడు చంద్రమోహన్‌రెడ్డి గ్రామస్తులతో కలిసి ఆవిష్కరించారు. పెగడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఉపాధ్యాయులు బడీడు పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సులోచన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రాయికల్, మేడిపల్లి, భీమారం, కోరుట్ల, కథలాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంఈవోలు లక్ష్మీనర్సయ్య, మధుసూదన్‌రెడ్డి, గంగుల నరేశం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్: బడిబాట కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు

## మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

జగిత్యాల రూరల్, జూన్ 6: మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని డీఆర్డీవో రఘువరణ్ సూచించారు. జగిత్యాల రూరల్ మండలంలోని ఐకేపీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం జగిత్యాల, చొప్పదండి నియోజకవర్గాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా సంఘాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో అలీప్ మహిళా శక్తి రాష్ట్ర ప్రాజెక్ట్ అధికారి పద్మావతి అన్నపూర్ణ, జిల్లా పరిశ్రమల అధికారి యాదగిరి, ఏపీడీ చరణ్ దాస్, పీపీఎంలు భారతి, మల్లేశం, జిల్లా ఏపీఎం చక్రవర్తి, మండల ఏపీఎం గంగాధర్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనిల్, కౌన్సిలర్ ప్రణిత, డీఎంజీ పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, జూన్ 6: గ్రామీణ ప్రాంత మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని అలీప్ సంస్థ ఉపాధ్యక్షురాలు స్వరూప పేర్కొన్నారు. మెట్‌పల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో డీఆర్డీఏ, ఐకేపీ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ లక్ష్మీప్రియ, ఐకేపీ డీపీఎం వెంకటేశ్, ఏపీఎంలు విమోచన, శంకర్, ఏఏఆర్ శంకర్, సీసీలు సూరయ్య, శ్రీనివాస్, అశోక్, వెంకటరమణ, పురుషోత్తం పాల్గొన్నారు.




జగిత్యాలరూరల్: మాట్లాడుతున్న అలీప్ మహిళా శక్తి రాష్ట్ర ప్రాజెక్ట్ అధికారి పద్మావతి అన్నపూర్ణ

## గిరిజనులకు ఐదు సీట్ల కేటాయింపు

జగిత్యాల రూరల్, జూన్ 6: జిల్లాలోని బెస్ట్ అవైలెబుల్ స్కూళ్లలో 2025 –26 విద్యా సంవత్సరంగానూ ప్రవేశాల కోసం గిరిజన విద్యార్థులకు నూతనంగా ఐదు సీట్లు కేటాయించినట్లు కలెక్టర్ సత్యప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడో తరగతిలో మూడు (లంబాడ బాలిక, బాలుర, గొండు బాలుర), 5వ తరగతిలో ఎరుకలకు ఒకటి, 8వ తరగతిలో లంబాడ బాలికకు ఒక సీటు కేటాయించినట్లు తెలిపారు. ఈ నెల 9నుంచి 17వరకు జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. 20న లాటరీ పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాల కోసం నంబర్‌ను (8499992214) సంప్రదించాలని సూచించారు.

## దరఖాస్తుల ఆహ్వానం

రాయికల్, జూన్ 6: రాయికల్ మండలం ఇటిక్యాల మోడల్ స్కూల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు అర్హత గల వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కొల్లూరి సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు, హిందీ, ఇంగ్లిష్, సైన్స్, సోషల్, టీజీటీ సబ్జెక్ట్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఆయా సబ్జెక్ట్‌లకు దరఖాస్తు చేసుకునే వారు సంబంధిత సబ్జెక్టులో డిగ్రీ బీఎడ్, టీపీటీ, హెచ్‌పీటీ, టెట్ క్వాలిఫై అయి ఉండాలన్నారు. తెలుగు, ఇంగ్లిష్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ, కామర్స్ (పీజీటీ) పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌తో పాటు బీఎడ్ పూర్తి చేసిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి గల ఈనెల 11లోగా మోడల్ స్కూల్లో నేరుగా వచ్చి దరఖాస్తులు అందజేయాలని కోరారు.

## విద్యార్థులకు అభినందన

పెగడపల్లి, జూన్ 6: పెగడపల్లి మండలం నామాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఆకాష్ నేషనల్ మీన్స్ కం మెరిట్ (ఎన్ఎంఎంఎస్) స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు మండల విద్యాధికారి సులోచన తెలిపారు. కాగా, పాఠశాలలో ఆకాష్‌ను గురువారం ఎంఈవోతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

మేడిపల్లి, జూన్ 6: దమ్మన్నపేట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు నలువాల హన్సిక, పవార్ సందీప్ ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు లలిత తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## బీఆర్ఎస్ శ్రేణులతో మాజీ మంత్రి సమీక్ష



మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కథలాపూర్, జూన్ 6: కథలాపూర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి శుక్రవారం పార్టీ మండల నాయకులతో సమావేశమయ్యారు. మండలంలో బీఆర్ఎస్, రాజకీయ పరిస్థితుల గురించి నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డిని మండల బీఆర్ఎస్ నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, బీఆర్ఎస్ నాయకులు గుండారపు గంగాధర్, ఎండీ రఫీక్, కల్లెడ శంకర్, పూండ్ర జనార్దన్‌రెడ్డి, లోక విజేందర్‌రెడ్డి, పుర్కుటపు సంతోష్‌రెడ్డి, గంగారెడ్డి, వేణు, సంజీవ్, దేవేందర్‌రెడ్డి, విద్యాసాగర్‌రావు, కిరణ్, వెంకటేశ్వర్ రావు, మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సాగు నీటి సమస్య పరిష్కారానికి కృషి



జంగం కుంటను పరిశీలిస్తున్న విప్ లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి, జూన్ 6: సాగు నీటి సమస్య పరిష్కారానికి అధిక ప్రాధాన్యమిస్తానని విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. పెగడపల్లి మండలం నామాపూర్‌లోని జంగం కుంటను శుక్రవారం ఆయన రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, జంగం కుంటలోని నీటిని మెగా ప్రాజెక్టు వారు ఖాళీ చేయించారని తెలిసి పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. దీనిపై సంబంధిత అధికారులు, మెగా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి చెరువును పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు వివరించారు. జంగం కుంట కింద 200 ఎకరాల ఆయకట్టు ఉందని, సాగు నీటికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాములుగౌడ్, ఇరిగేషన్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

మారుతీనగర్, జూన్ 6: మెట్‌పల్లి పట్టణంలోని శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయ పునర్నిర్మాణానికి ఎనుగందుల సంజీవ్ దంపతులు రూ.25,116 శుక్రవారం పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు ద్యావనపెల్లి రాజారాం, ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు సంకు ఆనంద్, అన్నం నాగరాజు, భాస్కర్, హనుమాండ్లు, సత్యనారాయణ, ప్రసాద్, గణేశ్, ఆడెపు రమణ, శివాజీ, గంగారాం, చిన్నయ్య, శ్యామ్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు




మానాలలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత

మల్యాల, జూన్ 6: భూసమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ బీఎస్ లత పేర్కొన్నారు. మానాల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సును ఆమె పరిశీలించారు. ఇప్పటి వరకు వచ్చిన అర్జీల వివరాలు తహసీల్దార్ కోట వసంతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బీఎస్ లత మాట్లాడుతూ, ప్రతి రైతు ఇచ్చిన దరఖాస్తును పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆర్ఐ రాణి, జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీరాముడి విగ్రహ తృతీయ వార్షికోత్సవం




సీతారాముల ఉత్సవమూర్తులకు అభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు - సరోజ దంపతులు

మెట్‌పల్లి రూరల్, జూన్ 6: బండలింగాపూర్‌లోని గండిహనుమాన్ ఆలయ ఆవరణలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు–సరోజ దంపతులు ఏర్పాటు చేసిన భారీ శ్రీరాముడి విగ్రహ తృతీయ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుల వేదమంత్రోచ్చరణలతో సీతారాముల కల్యాణం జరిపించారు. విద్యాసాగర్‌రావు దంపతులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నప్రసాదం పంపిణీ చేశారు.

## బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి

జగిత్యాల కలెక్టరేట్, జూన్ 6: బక్రీద్‌ను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. బక్రీద్‌ను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లు, మసీదులు, మార్కెట్, టవర్ సర్కిల్ ప్రాంతాల్లో చేపడుతున్న భద్రతా చర్యలను పరిశీలించి, సిబ్బందికి పలు సలహాలు, సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో భద్రతాపరంగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి ఒక్కరూ చట్టపరిధిలో నడుచుకోవాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, పశువుల అక్రమ రవాణా జరుగకుండా పకడ్బందీగా వాహనాలు తనిఖీ చేస్తున్నామని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులు నమ్మవద్దని సూచించారు. సమావేశంలో ఎస్బీ ఇన్‌స్పెక్టర్ ఆరీఫ్ అలీఖాన్, జగిత్యాల టౌన్ సీఐ వేణుగోపాల్, ఎస్ఐ కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ అశోక్ కుమార్

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, NADIMETLA LATHA, D/o. Nadimetla Swamy has Married Nagula Naresh, Residing at H.No. 2/40/8/A/1, Block B, Plot No. 8, Theegalaguttapally, Karimnagar-505 001. I have Changed My Name from NADIMETLA LATHA, D/o. Nadimetla Swamy to NAGULA PADMA, W/o. Nagula Naresh.
NT-343048

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

## పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జగిత్యాల, జూన్ 6: రాబోయే విద్యా సంవత్సరానికి పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ పేర్కొన్నారు. బడిబాట పాఠశాలల పునప్రారంభంపై కలెక్టరేట్‌లో శుక్రవారం కలెక్టర్ బీ సత్యప్రసాద్ సమావేశం నిర్వహించారు. 2025–26 విద్యా సంవత్సరానికి ఆరంభానికి ముందుగానే జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల జిల్లా అధికారులు, అన్ని మండల విద్యాధికారులకు పాఠశాల సన్నద్ధతపై, బడిబాటలో అమలు చేయాల్సిన చర్యలపై వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని గ్రామాల్లో పాఠశాలను ఇప్పటి నుంచే పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. పాఠశాలలో మౌలిక వసతులు, తరగతి గదులు, తాగునీటి వసతులు కల్పించాలన్నారను. టాయిలెట్, వంటగదుల శుభ్రంగా ఉంచాలన్నారు. కిచెన్ గార్డెన్ తప్పనిసరిగా మెయింటైన్ చేయాలన్నారు. బడిబాటలో తప్పనిసరిగా ప్రతి టీచర్ డోర్ టూ డోర్ సర్వే చేయాలన్నారు. ఐదేళ్లు నిండిన విద్యార్థులను తప్పనిసరిగా ప్రభుత్వ బడిలోనే చేరేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో డీఈవో రాము, జిల్లా స్థాయి అధికారులు, ఎంఈవోలు పాల్గొన్నారు.

*ఈవీఎం గోదాం పరిశీలన*

జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంను కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో మధుసూదన్, ఎన్నికల సూపరింటెండెంట్, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడికి పరామర్శ



సురేందర్‌రావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, తదితరులు

మేడిపల్లి, జూన్ 6: భీమారం మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు తండ్రి సురేందర్‌రావు ఇటీవల మృతి చెందాడు. కాగా, హరిచరణ్‌రావును శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, మాజీ ఎమ్మెల్సీలు నారదాసు లక్ష్మణ్‌రావు, చెన్నాడి సుధాకర్‌రావు, బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, కొమిరెడ్డి ఆజాద్, విజయ్ పరామర్శించారు. సురేందర్‌రావు చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అలాగే, హరిచరణ్‌రావును బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, నాయకులు సుధవేని గంగాధర్, చెన్నమనేని రవీందర్‌రావు, ఈర్నాల సంపత్‌కుమార్, రమేశ్‌రెడ్డి, సురేందర్‌రావు, ఆదిరెడ్డి, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు పరామర్శించారు.

## కొనసాగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులు

సారంగాపూర్/పెగడపల్లి/కోరుట్ల రూరల్/ఇబ్రహీంపట్నం/మేడిపల్లి, జూన్ 6: జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో శుక్రవారం భూ భారతి రెవెన్యూ సదస్సులు కొనసాగాయి. భూసమస్యలపై రెవెన్యూ అధికారులు అర్జీలు స్వీకరించారు. కాగా, సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో తహసీల్దార్లు వహీదొద్దీన్, సుజాత, పెగడపల్లి మండలం బతికపల్లి, నందగిరి గ్రామాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములుగౌడ్, తహసీల్దార్ రవీందర్, కొడిమ్యాల మండలం కోనాపూర్‌లో తహసీల్దార్ కిరణ్‌కుమార్, కోరుట్ల మండలం గుమ్లాపూర్, వెంకటాపూర్ గ్రామాల్లో తహసీల్దార్ కృష్ణచైతన్య, ఇబ్రహీంపట్నం మండలం గోదూర్, డబ్బా గ్రామాల్లో తహసీల్దార్ వరప్రసాద్, మేడిపల్లి మండలం కాచారం గ్రామంలో తహసీల్దార్ మునీందర్, భీమారం మండలం కాచారంలో తహసీల్దార్ రవికిరణ్, రెవెన్యూ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి



చెత్త సేకరణపై సూచనలు ఇస్తున్న మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్‌పల్లి టౌన్, జూన్ 6: సీజనల్ వ్యాధులపై పట్టణ ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ సిబ్బందికి సూచించారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 22వ వార్డులో సేకరిస్తున్న చెత్తను పరిశీలించారు. తడి, పొడి, హానికరమైన చెత్త, హోమ్ కంపోస్టింగ్, 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడకం నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఇంటితో పాటు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ మారు విష్ణువర్ధన్‌రెడ్డి, ముజీబ్, నిజాం, అశోక్, నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్యాబోధన



బడిబాట ర్యాలీ తీస్తున్న డీఈవో, గ్రామస్తులు

మెట్‌పల్లి రూరల్, జూన్ 6: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని జగిత్యాల డీఈవో రాము నాయక్ పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వేంపేట గ్రామంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడిలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో చంద్రశేఖర్, మెట్‌పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, హెచ్ఎం నాగ రాజకుమారి, నాయకులు మారంపెల్లి శ్రీనివాస్, ప్రవీణ్, పల్లి శేఖర్, జాతీయ క్రీడాకారుడు ఏలేటి ముత్తయ్య, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంప్యూటర్ శిక్షణ సర్టిఫికెట్లు అందజేత

కోరుట్ల, జూన్ 6: పట్టణంలోని కావేరిగార్డెన్‌లో శుక్రవారం మాస్టర్ మైండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఆకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం చేశారు. కంప్యూటర్ శిక్షణలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నిర్వాహకులు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు శివరాత్రి శివప్రసాద్, ఆయా ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.



సర్టిఫికెట్లతో విద్యార్థులు

## డీసీఎం వ్యాన్ బోల్తా

కొడిమ్యాల, జూన్ 6: మండలంలోని పూడూర్ గ్రామంలో జగిత్యాల –కరీంనగర్ ప్రధాన రహదారిపై శుక్రవారం మక్కల లోడ్‌తో వెళ్తున్న డీసీఎం వ్యాన్ ముందు టైర్ పగిలి బోల్తాపడింది. హెడ్ కానిస్టేబుల్ సౌందర్య తెలిపిన వివరాల ప్రకారం.. ఖానాపూర్ నుంచి హుస్నాబాద్ వెళ్తున్న డీసీఎం వ్యాన్ పూడూర్ గ్రామానికి చేరుకోగానే ముందు టైర్ పగలడంతో బోల్తాపడింది. ఆ సమయంలో రహదారిపై ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. రహదారిపై మక్కలను తొలగింపజేసి రహదారిని క్లియర్ చేశారు.

## గ్రామాల్లో డ్రైడే

కోరుట్ల రూరల్, జూన్, 6: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం డ్రైడే నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులతో మురుగు కాలువలను శుభ్రం చేయించి, చెత్తాచెదారం డంప్ యార్డుకు తరలించారు. పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వానకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, పారిశుధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల నిరసన

జగిత్యాల, జూన్ 6: అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు జగిత్యాల ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల అనంతరం జామా మసీద్ వద్ద వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు, మత పెద్దలు మీర్ కాజిమ్ అలీ, ముఫ్తీ నౌషాద్ అలీ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## వంద రోజుల ప్రణాళికపై సమీక్ష

జగిత్యాల, జూన్ 6: జిల్లా అర్బన్ మున్సిపల్ రూరల్ డెవలప్‌మెంట్ వంద రోజుల ప్రణాళికపై మున్సిపల్ కమిషనర్లు, అధికారులతో కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బీఎస్ లత శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలపై దృష్టిసారించాలని, తడి, పొడి చెత్తపై అవగాహన కలిగిఉండాలని, మలేరియా, డెంగ్యూ నివారణపై అవగాహన కార్యక్రమాలు ఉధృతం చేయాలని ఆదేశించారు. పన్ను వసూలు వేగవంతం చేయాలని దిశానిర్దేశనం చేశారు. కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

## శానిటేషన్ సిబ్బందికి ఓరియంటేషన్ కార్యక్రమం

జగిత్యాల టౌన్, జూన్ 6: జిల్లాలోని కేజీబీవీ, యూఆర్ఎస్, టీఆర్ఈఐఎస్ పాఠశాలల శానిటేషన్ సిబ్బందికి శుక్రవారం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ, పాఠశాలను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అనంతరం జీసీడీవో అనుపమ మాట్లాడుతూ, శిక్షణ పొందిన ప్రతి ఉద్యోగి ఆ నిపుణతను పాఠశాలలో ఉపయోగించి విద్యార్థి ఆరోగ్యానికి దోహదపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్‌వోలు నిషాంత్, షాహెద, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.